Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 195 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 12 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# కలెక్టర్ల కాన్ఫరెన్స్.. వివిధ అంశాలపై లక్ష్యాలను నిర్దేశించిన సీఎం










**అమరావతి, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రీయాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు.

**20 నెలల్లో సూపర్ సిక్స్ హిట్..**

ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్దామని సీఎం తెలిపారు.

**విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలు**

ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగదారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

**5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యం**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15 వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకు వచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**ముందే సాగుకు సిద్ధం అవుదాం..**

విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంట్రప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రాన మిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు.

**నీటి సంరక్షణా చర్యలు..**

సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భ జలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మెర్జెన్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు.

**జులై నాటికి వెలిగొండ పూర్తి**

ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని సీఎం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్‌ను ముందుకు తీసుకు వచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ. 14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుందన్నారు. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని...30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేశానని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్ట్‌ను 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర, రాయల సీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

**భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ...**

2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. పిటిషన్ కల్చర్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలని... అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని తెలిపారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఢిల్లీలో కూటమి ఎంపీల ఆత్మీయ కలయిక

**- సందడి చేసిన మంత్రి నారా లోకేష్ - కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు ఇంట్లో విందు**









**ఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో ఉన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో సందడి చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు కూటమి ఎంపీలు, మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. రామ్మోహన నాయుడు మాతృమూర్తి లోకేష్‌ను ఆశీర్వదించారు. రామన్న పిల్లలను ఎత్తుకున్న లోకేష్ వారితో సరదాగా మాట్లాడించారు. పెద్దమ్మ పురందరేశ్వరి ఆశీస్సులు తీసుకున్నారు. ఎంపీలందరినీ పేరుపేరునా పలకరిస్తూ సందడి చేశారు.

**జిల్లా కలెక్టర్‌ల కాన్ఫరెన్స్‌లో గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**



# పది లక్షల మంది రైతులను పూర్తిస్థాయి ప్రకృతి వ్యవసాయదారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- వెల్లడించిన రైతు సాధికార సంస్థ సిఇఓ రామారావు**






**గుంటూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతం చేసే లక్ష్యంతో, ఈ ఏడాది 10 లక్షల మంది రైతులను ఎస్ 2 ఎస్ (విత్తనం నుంచి విత్తనం వరకు) రైతులుగా చేయడమే ప్రధాన లక్ష్యమని రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్‌ఎస్) ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సిఇఓ) రామారావు పేర్కొన్నారు. బుధవారం గుంటూరులోని ఎం.హెచ్. ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి నిర్వహించిన రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2016 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (APCNF) ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు 40 లక్షల మంది రైతులను ఈ సాగు పద్ధతిలోకి తీసుకువచ్చామని తెలిపారు. 2026వ సంవత్సరాన్ని 'ఎస్ టు ఎస్' (S2S) సంవత్సరంగా ప్రకటిస్తున్నామని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రతి రైతు సేవ కేంద్రం (RSK) పరిధిలోని సిబ్బంది మరియు ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు (ICRPs) సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. 365 రోజుల పాటు భూమిని పచ్చదనంతో కప్పి ఉంచే 'ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్' (PMDS) పద్ధతిని ప్రతి రైతుకూ చేరువ చేయాలని ఆయన సూచించారు. సంస్థ సీనియర్ కన్సల్టెంట్ రాయుడు మాట్లాడుతూ, హరిత విప్లవం పేరుతో వాడిన రసాయనాల వల్ల భూసారం క్షీణించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా దేశీయ విత్తనాలను వాడాలని, 10 నుండి 12 రకాల అంతర పంటలను వేయడం ద్వారా భూమిలో కర్బన శాతం పెరిగి దిగుబడులు మెరుగుపడతాయని వివరించారు. ఏకపంట విధానం వల్ల వచ్చే చీడపీడల నివారణకు 'ఏటీఎం (ATM) ఏ గ్రేడ్' వంటి నూతన నమూనాలను రైతులు అవలంబించేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డి.డి.ఏ. కళ్యాణ్ కుమార్, డి.డి.హెచ్. ప్రభాకర్, రైతు సాధికార సంస్థ అధికారులు రామచంద్రరావు, చంద్రశేఖర్, చక్రవర్తి, గోపీచంద్, రాజేశ్వర రావు, హేమ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలెక్కనున్న 8 ఎర్రరైళ్లు....16 నుంచి అందుబాటులోకి

**తిరుపతి, (రాజధాని వార్తలు):** దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రయాణికులకు సేవలందిస్తూ వచ్చిన ఎనిమిది పసుపురైళ్ల స్థానంలో సరికొత్త 'ఎర్రరైళ్లు' ఈ నెల్లోనే పట్టాలెక్కనున్నాయి. తిరుపతి–పూరి, బిలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్, తిరుపతి–రామేశ్వరం ఎక్స్‌ప్రెస్, అమరావతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, కాకినాడటౌన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఐసీఎఫ్ నుంచి ఎల్‌హెచ్‌బీకి రైల్వేశాఖ మార్చింది. ఈ నేపథ్యంలో తమిళనాడు పెరంబదూర్‌లో నూతన ఎర్రబోగీలతో సహా 130 కిలోమీటర్ల వేగంతో నడిచే పచ్చరంగు ఇంజన్లు తయారయ్యాయి. మొత్తం ఎనిమిదిరైళ్లను ఇప్పటికే ప్రయోగాత్మ కంగా పట్టాలెక్కించి విశాలంగా కడప జిల్లా ప్రొద్దుటూరు రైల్వే యార్డ్‌కు, రామేశ్వరం రైల్వేస్టేషన్‌కు తరలించారు. ప్రస్తుతానికి అక్కడ తుది పరీక్షలు జరుగుతున్నాయి.

కాలానుగుణంగా తయా రు చేసిన ఈ రైళ్లలో మెరుగైన సదుపాయాలను పొందుపరిచారు. డోర్స్, ఏసీ, ఫ్యాన్స్, లైటింగ్, వాటర్, బాత్‌రూమ్స్, బ్రేక్‌సిస్టమ్, స్పీడు, కంట్రోల్, బెర్తు, సీటింగ్ కెపాసిటీ పెంచడం వంటి తాజా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అత్యాధునిక సౌకర్యాలు కల్పించారు.

# తల్లిదండ్రుల ప్రోత్సాహమే నా విజయ రహస్యం

## - యూపీఎస్సీ సివిల్స్‌లో 520వ ర్యాంక్ సాధించిన మేదర హర్షిత



**విజయవాడ పశ్చిమ, (రాజధాని వార్తలు):** ఇటీవల ప్రకటించిన యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్షల ఫలితాల్లో 520వ ర్యాంక్ సాధించిన మేదర హర్షితను బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని చిట్టినగర్ కొత్తపేటలో ఉన్న ఆమె స్వగృహంలో పలువురు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా హర్షిత మాట్లాడుతూ తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. హర్షిత తండ్రి పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజల సమస్యలను సమీపంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్న విధానం చిన్ననాటి నుంచే తనపై ప్రభావం చూపిందన్నారు. ఎంతో మంది తమ కష్టాలు చెప్పుకుంటూ తన తండ్రిని ఆశ్రయించే సందర్భాలు చూసినప్పుడు తాను కూడా సమాజానికి సేవ చేయాలనే సంకల్పం పెరిగిందని చెప్పారు. ఆ ఆలోచనతోనే బీటెక్ చదువుతున్న సమయంలో సివిల్ సర్వీసులను లక్ష్యంగా పెట్టుకుని కృషి చేసి ఈ విజయాన్ని సాధించానన్నారు. హర్షిత తండ్రి విజయవాడ ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న సుధాకర్ అన్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ప్రముఖ రచయిత, ఏపీజే ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అన్నవరపు బ్రహ్మయ్య, ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, రచయిత యేమినేని వెంకటరమణ, యాత్ర లోకం మాసపత్రిక సంపాదకులు తాళ్లూరి అనిల్ కుమార్, వసంత ప్రభ దినపత్రిక సంపాదకులు వసంత్ తదితరులు హర్షితతో పాటు ఆమె మాతృమూర్తిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# అసత్యాల విషజీవి జగన్ : మంత్రి సుభాష్ ధ్వజం



**అమరావతి, (రాజధాని వార్తలు):** జగన్‌రెడ్డి అబద్ధాలు, మోసాలు తెలుసుకున్న ప్రజలు, వైసీపీని పాతాళంలో పాతరేసినా ఆయన తీరులో మార్పు రావడం లేదంటూ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆక్షేపించారు. అబద్ధాలు, అసత్యాలతో కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి విషం కక్కుతున్నారని వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. గత అయిదేళ్ళపాలనలో దోపిడీ చేసిన బాగోతాలు బయటపడడంతో సమాధానం చెప్పే దమ్ము లేని దద్దమ్మ జగన్ అంటూ ఘాటుగా విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అప్పులు పెరిగిపోతున్నాయంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు జగన్ నానా యాగీ చేస్తున్నాని ఆయన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. అప్పులు ఎలా, ఎందుకు, ఎవరి పాలనలో ఎంత పెరిగాయో ప్రజలకు నిజాలు తెలియవనుకోవడం జగన్ అవివేకానికి నిదర్శనమన్నారు. జగన్‌రెడ్డి అయిదు సంవత్సరాల పాలనలో రాష్ట్ర అప్పులు ఏ స్థాయికి చేరాయో అందరికీ తెలుసని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆయన ఛిన్నాభిన్నం చేసిన ఉదంతం ఇంకా ప్రజలు మరచిపోలేదని వాసంశెట్టి సుభాష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉచిత పథకాలు, ప్రచారం పేరుతో అప్పులు చేసి రాష్ట్రాన్ని దోపిడీ చేశారని ఆయన ఎద్దేవా చేశారు. నేడు రాష్ట్ర అప్పులు పెరిగిపోతున్నాయని సిగ్గు లేకుండా సుద్దపూస మాటలు చెబుతున్నారంటూ జగన్‌పై సుభాష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన పాలనలో చేసిన ఆర్థిక దోపిడీ మరుగున పడేలా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేయడం సిగ్గు అనిపించడం లేదా? అని జగన్ రెడ్డిని మంత్రి సుభాష్ ప్రశ్నించారు. అప్పులు చెయ్యడం తప్పు కాదు. కానీ వాటిని దేని కోసం చేస్తున్నారన్నది ప్రజలందరూ గ్రహిస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకునే అప్పులు పెట్టుబడులు రావడానికి, మౌలిక వసతులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనకు, ఆర్థిక వృద్ధికి అవసరమైన అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసమేనన్న సంగతి ప్రజలందరికీ తెలిసినా ఏమి తెలియని రాజకీయ అజ్ఞాని జగన్ రెడ్డి అంటూ విమర్శించారు. జగన్ పాలన రాష్ట్రాన్ని అప్పుల భారంతో బలహీనపరిస్తే, కూటమి ప్రభుత్వం అప్పులను అభివృద్ధిగా మార్చే కృషి చేస్తోందని సుభాష్ తెలిపారు. పదకొండు మంది వైసీపీ ఎమ్మెల్యేల గురించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్ కూడా జగన్ రెడ్డి సరిగా అర్థం కానట్టు ఉందని ఎద్దేవా చేశారు. పవన్ చేసింది పొగడ్త అనుకుని చంకలు బాదుకుంటున్న వైసీపి వాళ్ళను చూసే జాలి వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ప్రధాని అవుతారంటూ మీడియాలో వస్తున్న కథనాలపై జగన్ అక్కసు వెళ్ళగక్కడానికి మంత్రి సుభాష్ తీవ్రంగా ఆక్షేపించారు. జగన్ రాజకీయాల్లోకి రాకముందే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన రాజకీయ దురంధరుడు చంద్రబాబు అన్నారు. ప్రధాన మంత్రి అవకాశాలు వచ్చినగాని రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ పదవిని త్యజించిన వ్యక్తి చంద్రబాబు అనే సంగతి జగన్ కు తెలియకపోవడం శోచనీయమన్నారు. అసలు. జగన్ సీఎంకు తక్కువ, ఎమ్మెల్యేకు ఎక్కువ అలాంటి వ్యక్తా చంద్రబాబుపై కామెంట్ చేసే హక్కు ఎక్కడదని సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు అయినా దక్కుతుందనే విషయాన్ని జగన్ గ్రహిస్తే మంచిదని సుభాష్ హితవు పలికారు.

# సిద్ధార్థ విద్యార్థులతో ఓపెన్ హౌస్ నిర్వహించిన హనుమాన్ జంక్షన్ పోలీస్



**హనుమాన్ జంక్షన్, (రాజధాని వార్తలు):** హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురేష్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి హనుమాన్ జంక్షన్‌లో ఉన్నటువంటి సిద్ధార్థ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు 8వ తరగతికి చెందినటువంటి వాళ్ళు దాదాపుగా 70 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా రిసెప్షన్ లిస్టు ఉద్యోగ విధానాల గురించి పిల్లలందరికీ ప్రత్యేకంగా వివరించారు. తర్వాత ఆఫీస్ రూమ్, పోలీస్ వారి విధివిధానాలు, అలాగే స్టేషన్‌లోని ఎస్ఐ 1, మరియు ఎస్ఐ 2 రూమును గురించి వివరించారు. ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్, గురించి పిల్ల లందరికీ ప్రత్యేకంగా వివరించారు. లాకప్ రూమ్స్ గురించి మరియు రికార్డ్ రూమ్, కేసు నమోదు, స్టేషన్ నో మరియు 112, నో, గురించి పిల్లలందరికీ తెలియజేయడం జరిగింది. అలాగే గంజాయి రవాణాలో పట్టుపడ్డ వాహనాలు మరియు ద్విచక్ర వాహనాలు చూపించి, వాటి గురించి వివరించారు. ఆఖరిగా వాకీ టాకీ పనిచేసే విధానం వివరించి పిల్లలతో మాట్లాడించటం జరిగిందని స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు సాయి ప్రసాద్ తెలియచేశాడు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పిచేశ్వరరావు, నాగమల్లేశ్వర రావు, సురేష్, పోలీస్ స్టేషన్, మరియు పోలీస్ వారి విధివిధానాలు తెలుసుకున్నందుకు విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# జగన్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మంత్రి నారా లోకేష్



**అమరావతి, (రాజధాని వార్తలు):** మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు ఎక్స్ వేదికగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అభివృద్ధి నిరోధకుడుగా పేరుగాంచిన జగన్ రెడ్డి.. మళ్లీ విమర్శల దాడి చేస్తున్నారంటూ మంత్రి ఫైర్ అయ్యారు. 'జగన్ అమరావతిని వ్యతిరేకించారు. అలానే విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారు. ఐటీ ఉద్యోగ కల్పనకు వ్యతిరేకంగా జగన్.. తన పార్టీ నేతలతో కోర్టులో పిల్స్ వేయిస్తున్నారు. వైజాగ్‌లో ఏర్పాటు చేస్తున్న గూగుల్, ఏఐ హబ్‌కు వ్యతిరేకంగా వైసీపీ ఎంపీతో కోర్టులో పిల్ వేయించారు. ఏపీ యువత, అభివృద్ధి అంటే జగన్‌కు ఎందుకు వ్యతిరేకతో అర్థం కావడం లేదు. వారు ఎన్ని అవరోధాలు సృష్టించిన ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ఎవరు ఆపలేరు' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# 16న విజయవాడలో రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

## - రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు
## - ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల



**అమరావతి, (రాజధాని వార్తలు):** పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ముస్లిం మైనారిటీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఏ-కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా, మనోరంజకంగా నిర్వహించాలని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు.

**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు**

విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇఫ్తార్ కోసం ప్రభుత్వం విడుదల చేసిన రూ. 1.50 కోట్లు మొత్తంలో రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ నిర్వహణకు పోను, మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఇఫ్తార్ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ప్రజలందరిలో మత సామరస్యం, సోదరభావం, ఐక్యతాభావం పెంపొంది, తద్వారా సమాజ పురోగతి మరింత ముందుకు సాగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# రాష్ట్ర పండుగగా మొల్ల జయంతి

## - ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ - విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి, (రాజధాని వార్తలు):** మొట్టమొదటి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల (మొల్లమాంబ) జయంతిని ఈ నెల 13న రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె వెల్లడించారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) తెలుగుజాతి గర్వించదగ్గ రచయిత్రి అని కొనియాడారు. నన్నయ్య ఆదికవి అయితే ఆది కవయిత్రి మొల్ల అని కీర్తించారు. సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని తెలుగు భాషలోకి అనువదించారన్నారు. మొల్ల రచించిన ఆ రామాయణం మొల్ల రామాయణంగా ప్రఖ్యాతిగాంచిందన్నారు. మొల్ల స్వస్థలం కడప జిల్లా గోపవరం గ్రామవాసి అని తెలిపారు. 16వ శతాబ్దానికి చెందిన మొల్ల సామాన్యమైన కుమ్మరి కుటుంబంలో జన్మించారన్నారు. తెలుగు సాహిత్యానికి మొల్ల చేసిన సేవలు అభినందనీయమన్నారు. మొల్ల రాష్ట్ర స్థాయి జయంతిని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో కూటమి ప్రభుత్వం పేర్కొందన్నారు. మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

**మంత్రి సవితకు ఆహ్వానం**

ఈ నెల 13న మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయి మొల్ల జయంతి కార్యక్రమంలో హాజరు కావాలంటూ రాష్ట్రబీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను రాష్ట్ర కుమ్మరి, శాలివాహన డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ ఆహ్వానించారు. ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి ఆయన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఏజిఐసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.వి.ఆర్.శ్రీనివాస్









**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజారాజధాని అమరావతిలోని కీలక ప్రాజెక్టులున్న అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ (ఏజిసి) సైట్‌లలో అమరావతి గ్రోత్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏజిఐసిఎల్) మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.వి.ఆర్.శ్రీనివాస్ బుధవారం పర్యటించారు. శాసనసభ, లోక్ భవన్, హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు సైట్‌లను ఎండీ పరిశీలించారు. ఆయా సైట్‌లలో నిర్మాణ పనులు పరిశీలించిన ఎండీ, ప్రాజెక్టు పనులను నిర్వహిస్తున్న గుత్తేదారులు, ఇంజినీరింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయా సైట్‌ల వద్ద పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులు ఎండీకి వివరించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఎస్‌విఆర్ సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

# రైతన్నల పాలిట పెద్దన్న ముఖ్యమంత్రి చంద్రన్న

**- విడవలూరు మండల కేంద్రంలో ధాన్య సేకరణ కేంద్రం ప్రారంభం - మండల వ్యాప్తంగా 20 వేల 200 ఎకరాలలో వరి సాగు 65 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా - ధాన్యం విక్రయాల్లో ఏవైనా సమస్యలుంటే 1967 టోల్ ఫ్రీ నంబర్‌తో కంట్రోల్ రూమ్ కాల్ చేయండి - రైతులు పంటను కల్లం వద్దే అమ్ముకునే సరికొత్త వ్యవస్థ తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వం - రైతు సమస్యలపై అవగాహన వున్న నాయకుడు దివంగత మాతూరు శ్రీనివాసులు రెడ్డి - పట్టాదార్ పాస్ పుస్తకాలు మరియు భూసార పరీక్ష పత్రాల పంపిణి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రైతుల కష్టానికి తగిన గిట్టుబాటు ధర దక్కాలన్నదే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. విడవలూరు మండల కేంద్రంలో ధాన్య సేకరణ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను రైతునే అయినప్పటికీ వ్యవసాయ సంబంధ బాధ్యతలన్నీ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చూస్తారని తనకు రైతు సమస్యలపై అవగాహన కల్పించింది దివంగత మాతూరు శ్రీనివాసులు రెడ్డినే అన్నారు. గత సంవత్సరం రబి సీజన్ సందర్భంగా ధాన్య సేకరణకు సంబంధించి మాతూరు శ్రీనివాసులు రెడ్డి చూపించిన చొరవను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా మననం చేసుకున్నారు. ధాన్య సేకరణలో తలెత్తే గోనె సంచుల కొరత, ట్రాన్స్ పోర్ట్ తదితర సమస్యలపై జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు మరియు మిల్లర్లతో ఇప్పటికి పలు సార్లు చర్చించడం జరిగిందని రైతులకు అండగా నిలిచి సహాయ సహకారాలు అందించేందుకు అందరూ హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పాలిట పెద్దన్నలా రైతు సంక్షేమ పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక అస్తిత్వం కోల్పోయిన సాగునీటి సంఘాల ఏర్పాటు, సాగునీటి కాలువల పూడికతీత లాంటి చర్యలు రైతులకు ఎంతో ఉపయోగపడ్డాయనన్నారు. రైతులు ధాన్య ఆరబెట్టుకునేందుకు ప్రతి మండలానికి ఒక కళ్ళం ఏర్పాటు చేస్తున్నామని కల్లాల ద్వారా తేమ శాతంలాంటి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనన్నారు. రైతులు ఎదుర్కుంటున్న తేమ శాతం సమస్యను కలెక్టర్ హిమాన్షు శుక్లా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. ఈ నెల 13వ తేది అన్నదాత సుఖీభవ తాలూకు ఆర్థిక సహాయం అందనున్న నేపథ్యంలో ప్రతి రైతు సమీప రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి ఫార్మర్ ఐడి లు చెక్ చేసుకోవాలని పేర్లు లేకుంటే వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు మరియు భూసార పరీక్షా పత్రాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రైతులకు అందచేశారు. అనంతరం కొడవలూరు గ్రామ పంచాయతీకి సంబంధించి 28 చెత్త తరలించే రిక్షాల ప్రారంభోత్సవంతో పాటు పారిశుధ్య కార్మికులకు 168 డస్ట్ బిన్స్ అందచేశారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారిణి అనితతో పాటు మండల నాయకులు ప్రభుత్వ రైతు సంక్షేమ విధానాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు విడవలూరు మండల తెలుగుదేశం మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 12 లక్షలతో కొడవలూరులో షాది మంజిల్ పునరుద్ధరణ

**- వివాహాది శుభకార్యాల సందర్భంగా ఫంక్షన్ హాల్స్ ఖర్చులు భరించలేని పేద ముస్లిం కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది - కూటమి ప్రభుత్వ పాలనలో మైనారిటీ సంక్షేమానికి పెద్దపీట - 2025-26 ఆర్థిక సంవత్సరంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం బడ్జెట్లో 5 వేల 434 కోట్లు - కూటమి ప్రభుత్వ పాలనలో మసీదులలో ఇమామ్‌లకు నెలకు 10 వేలు మౌజన్‌లకు 5 వేల రూపాయల చొప్పున గౌరవ వేతనాలను అందిస్తున్నాం - మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం స్వచ్ఛ రధం ప్రారంభం - కొడవలూరులో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండల కేంద్రంలో 12 లక్షల రూపాయల వ్యయంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ముస్లిం సోదరుల కోసం షాదీ మంజిల్ పునరుద్ధరణ పనులు పూర్తి చేసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కొడవలూరులో షాదిమంజిల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ వివాహాది శుభకార్యాల సందర్భంగా ఫంక్షన్ హాల్స్ ఖర్చులు భరించలేని పేద, మధ్య తరగతి ముస్లిం సోదరుల అవసరాలను గుర్తించి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఈ షాధీ మంజిల్ ఆధునీకరించామన్నారు. కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం బడ్జెట్లో 5 వేల 434 కోట్లు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 173 కోట్ల 57 లక్షల రూపాయలు కేటాయించారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో మసీదులలో ఇమామ్ లకు నెలకు 10 వేలు మౌజన్‌లకు 5 వేల రూపాయల చొప్పున గౌరవ వేతనాలను అందిస్తున్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం స్థానిక స్థానిక ముస్లిం యువకులు నిర్వహిస్తున్న స్వక్షంద సంస్థ ద్వారా చేపట్టిన రైస్ బ్యాగ్ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పి4 విధానం ద్వారా సంపన్నులు నిరుపేదల నిరుపేదలకు సహాయం అందించడం స్వచ్ఛంద సేవలాంటిదేనన్నారు. ప్రజాహిత కార్యకమాలు చేసున్న యువతను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కొడవలూరు పంచాయతీకి చెందిన చెత్త తరలించే స్వక్ష రధాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణలో పారిశుధ్య సిబ్బందితో ప్రజలు సహకరించాలని సూచించారు ఇళ్లల్లోని వ్యర్థాలు వీధుల్లో పారేయకుండా స్వక్ష రధ సిబ్బందికి అందచేసి పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం ప్రభుత్వం త్వరలో ప్రతి గ్రామానికి చెత్త తరలించే స్వచ్ఛ రథాలు అందచేయనుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులతో పాటు కొడవలూరు మండల తెలుగుదేశం మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాధవి లత అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం హాస్పిటల్ సూపరింటెండెంట్ మాధవి లత అధ్యక్షతన జరిగినది. అభివృద్ధి కమిటి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇమాంశు శుక్లా. హాస్పిటల్‌లో ఎక్కువ మందికి సేవకు వారికి కావలసిన వసతులు పరికరాలు గురించి అన్ని విభాగాల హెచ్ఓడిలతో చర్చించడం జరిగినది. హాస్పిటల్‌కి అత్యవసరంగా అవసరమైన నిధులను ఆమోదించడం జరిగినది. రాబోయే సమావేశానికి ఖచ్చితంగా ఆపరేషన్లు ఓపిలు పెరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇమాంశు శుక్లా. హాస్పిటల్ సిబ్బంది కొరతను భర్తీ చేయాలని అభివృద్ధి కమిటి సభ్యులు కోరిన వెంటనే కొత్త సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీఓ, డిప్యూటీ కలెక్టర్, నెల్లూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, నెల్లూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, వివిధ విభాగాల హెచ్ఓడిలు మరియు అభివృద్ధి కమిటి సభ్యులు మొగరాల సురేష్ మడపర్తి శ్రీనివాసులు దారా మల్లికార్జున, బోడే బ్రాహ్మరెడ్డి, అభిదా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ విపిఆర్ చొరవతో జేమ్స్ గార్డెన్ సమస్యలకు పరిష్కారం

**- కాంపౌండ్ వాల్ నిర్మాణంపై రైల్వే శాఖ దృష్టి - ప్రజా భద్రత, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత - రైల్వే ఆస్తుల రక్షణకు పటిష్ట చర్యలు**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని జేమ్స్ గార్డెన్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు విజయ్ మహాల్ గేట్ వరకు ఉన్న రహదారి, రైల్వే ట్రాక్ వెంట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తులకు రైల్వే శాఖ స్పందించింది. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో రైల్వే ట్రాక్ వెంట పరిశీలన చేపట్టి ప్రజల భద్రతకు చర్యలు తీసుకుంటోంది. జేమ్స్ గార్డెన్ నుంచి విజయ్ మహాల్ గేట్ వరకు ఉన్న రహదారి, రైల్వే ట్రాక్ వెంట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఇటీవల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి డివిజనల్ రైల్వే మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన రైల్వే శాఖ జేమ్స్ గార్డెన్ మరియు వెంకట్రామపురం రైల్వే ట్రాక్ పరిమితుల వెంబడి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రైల్వే అధికారులు సంయుక్తంగా స్థల తనిఖీ నిర్వహించి భూహద్దులు, పరిమితులను ధృవీకరించినట్లు చెప్పారు. అలాగే హై-స్పీడ్ రైళ్లను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో రైల్వే భద్రతకు కాంపౌండ్ గోడల నిర్మాణం తప్పనిసరి అని, రైల్వే సరిహద్దు వెంబడి శాశ్వత కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు. ఏప్రిల్ 15, 2026 నాటికి వీటి నిర్మాణం పూర్తి చేసేందుకు నిర్ణయించామన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం జేమ్స్ గార్డెన్ వరకు విస్తరించే పనులపై పరిశీలిస్తామన్నారు. స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రైల్వే భూమిని స్పష్టంగా గుర్తించడం, అతిక్రమణలను నిరోధించడం, అనధికార కార్యకలాపాలను అరికట్టడానికి వీలవుతుందని పేర్కొన్నారు. రైల్వే శాఖ స్పందనపై జేమ్స్ గార్డెన్ హౌస్ ఓనర్స్ అండ్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇండ్ల వెంకట రాఘవేంద్ర, నాగేశ్వరరావు, నాగేంద్ర తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను ఎంపీకి విన్నవించిన వెంటనే రైల్వే శాఖ దృష్టికి తీసుకువెళ్లారని, వారి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎంపీకి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంపాదకీయం

## నితీశ్ నిష్క్రమణ సూచిస్తున్నదేమిటి?

రెండు దశాబ్దాల నాటి మాట. 2006 జనవరిలో హైదరాబాద్‌లోని బాలయోగి ఆడిటోరియంలో కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన సహచరుడు కేవీపీ రామచంద్రరావు రాత్రింబగళ్లు కష్టపడి ఈ ప్లీనరీని దిగ్విజయంగా నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ హైదరాబాద్‌లో జరిగిన ఏర్పాట్లు చూసి పొంగిపోయారు. ఇక ఆ తర్వాత జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కేవీపీకి రాజ్యసభ సీటు ఖాయమైనట్లు ఊహాగానాలు వచ్చాయి. అభ్యర్థుల ఎంపిక సమీపిస్తున్న సమయంలో ఒక రోజు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్‌సింగ్‌ను అడిగినప్పుడు కేవీపీకే రాజ్యసభ సీటు వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. ఆ విషయం వార్తగా రాశాను. మరునాడు దిగ్విజయ్‌సింగ్ మీడియా కలిసినప్పుడు 'కేవీపీకే రాజ్యసభ సీటు ఇస్తారని వార్త వచ్చింది కదా.. ఆయనకే ఇస్తున్నారా?' అని ఒక మిత్రుడు అడిగాడు. 'ఎవరు చెప్పారు మీకు.. ఇంతకీ కేవీపీ ఎవరు?' అని దిగ్విజయ్‌సింగ్ నవ్వుతూ అడిగారు. ఒక్క రోజులోనే కాంగ్రెస్ అధిష్ఠానం మూడ్ మారిపోయింది. వైఎస్ ప్రత్యర్థులు కొందరు ఢిల్లీలో అధిష్ఠానానికి లేనిపోనివి చెప్పి సోనియా మనసు మార్చేశారు. ఆ రోజుల్లో దాదాపు 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉండేది. ప్రతి చిన్న విషయానికి వైఎస్ ఢిల్లీకి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. తన ఆత్మబంధువుకు రాజ్యసభ సీటు వచ్చేందుకు ఆయన మరో రెండేళ్లు వేచి ఉండాల్సి వచ్చింది. వైఎస్ నాటి పరిస్థితితో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత బలవంతుడనే చెప్పాలి. నాడు వైఎస్ తన కుడిభుజానికి రాజ్యసభ సీటు అడిగిన వెంటనే ఇప్పించలేకపోయారు కాని రేవంత్ వేం నరేందర్ రెడ్డికి సీటు ఇప్పించడంలో కృతకృత్యులు కాగలిగారు. కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో విశ్వాసపాత్రుడుగా ఉన్న వైఎస్ తన సోదరుడు వివేకానందరెడ్డిని రాజీనామా చేయించి తన కుమారుడు జగన్మోహన్‌రెడ్డికి కడప సీటు ఇప్పించాలనుకున్నా అధిష్ఠానం అందుకు ఒప్పుకోలేదు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని మెప్పించేలా చేసుకోవడానికి వైఎస్‌కు చాలా సంవత్సరాలు పట్టింది. ఆయన చనిపోయిన తర్వాత అధిష్ఠానం ఆయన కుమారుడిపై కేసులు పెట్టించేందుకు కూడా వెనుకాడలేదు. కాని రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాలుగేళ్లలోపే పీసీసీ అధ్యక్షుడు కావడం, ఆ తర్వాత నాలుగేళ్లకే ముఖ్యమంత్రి కావడం, రాజ్యసభ సీటు విషయంలోనే కాదు, చాలా అంశాల్లో అధిష్ఠానం ఆయన మాటలకు తలొగ్గేలా చేసుకోవడం వెనుక విజయ రహస్యం ఏమిటి? తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి వేం నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ఎంత రాజకీయ ప్రాముఖ్యత ఉన్నదో, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ రాజ్యసభకు పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉన్నదని చెప్పక తప్పదు. ఒకటి మారిన కాంగ్రెస్ అధికార సంస్కృతిని సూచిస్తే రెండవ పరిణామం దేశమంతటా విస్తరిస్తున్న బీజేపీ రాజకీయ అధిపత్య సంస్కృతిని ప్రతిబింబిస్తోంది. బిహార్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న, ఎన్డీఏ కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించిన నితీశ్‌కుమార్ సీఎం పదవిని వదులుకోవడంపై ఆ పార్టీ నేతలు ఇప్పటికీ దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేదు. జనతాదళ్(యు) పార్టీ అంతర్గత సమావేశాల్లో పలువురు ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించారు. నితీశ్‌కుమార్ 1 అన్నేమార్గ్ నివాసం బయట ఉన్న పార్టీ కార్యాలయాన్ని జేడీ(యూ) కార్యకర్తలు ధ్వంసం చేశారు. నితీశ్ రాజీనామా వెనుక అజ్ఞాత కుట్రదారులు ఉన్నారంటూ నినాదాలు చేశారు. నిన్నమొన్నటి వరకూ నితీశ్ కుమారుడు నిశాంత్ రాజకీయాల్లోకి వస్తారని ఎవరూ ఊహించలేదు. పైగా నితీశ్ పలు సందర్భాల్లో వారసత్వ రాజకీయాలను తీవ్రంగా విమర్శించారు. తన ఇష్టప్రకారమే రాజ్యసభకు రావాలనుకుంటున్నానని నితీశ్ ఎన్ని చెప్పినా ఆయన ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడం సహజంగా జరిగిన పరిణామం కాదని ప్రస్తుతం దేశ రాజకీయాలు నడుస్తున్నతీరు గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ అర్థమవుతోంది. నిజానికి నితీశ్ పాట్నాను వదులుకుని ఢిల్లీకి రావడానికి అవసరమైన స్క్రిప్ట్ బీజేపీ ఎప్పటి నుంచో రచిస్తోందని తెలుస్తోంది. ఫిబ్రవరి చివరి వారంలో హోంమంత్రి అమిత్ షా సీమాంచల్ ప్రాంతంలో మూడు రోజుల పాటు జరిగిన పర్యటనలో పార్టీ నేతలతో జరిపిన కీలక చర్చల తర్వాత ఈ మేరకు నిర్ణయం జరిగిందని, మధ్యవర్తుల ద్వారా నితీశ్‌తో సంప్రదింపులు జరిపి తప్పుకోక తప్పదని తేల్చారని రాజకీయ కథనాలు వచ్చాయి. అయితే హిందీ బెల్ట్‌ను పూర్తిగా వశపరుచుకున్న భారతీయ జనతా పార్టీ బిహార్‌ను కూడా పూర్తిగా కైవశం చేసుకోవాలని ఎప్పటి నుంచో వ్యూహరచన చేస్తోంది. బిహార్‌ను పూర్తిగా సైద్ధాంతికంగా స్వాధీనం చేసుకునేందుకు బీజేపీ పావులు కదిపినందువల్లే ఈ పరిణామం జరిగిందని, తద్వారా మొత్తం ఉత్తర భారతంలో అధికార రాజకీయాలను తన పట్టులోకి తీసుకు రాగలిగిందని అనేక మంది రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 18శాతం ముస్లింలు, బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఉన్న బిహార్‌ను హిందూత్వ, జాతీయవాదం విషయంలో ప్రయోగశాలగా మార్చాలని బీజేపీ భావించడంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిణామం ఒక రకంగా రక్తరహిత తిరుగుబాటు అని అభివర్ణించినవారు కూడా ఉన్నారు. మండల్ రాజకీయాల మూలంగా బిహార్‌లో పెల్లుబుకిన సామాజిక శక్తుల్లో భాగంగా. సోషలిస్టు నేత కర్పూరీ ఠాకూర్ శిష్యులైన లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ తమను ఎవరూ విస్మరించలేని శక్తులుగా ప్రభవించారు. వెనుకబడిన వర్గాలకు ఒక గౌరవం కల్పించారు.

# నాటు తుపాకీ మిస్ ఫైర్ కావడంతో 12 ఏళ్ల బాలుడి మృతి - ఇద్దరు నిందితుల అరెస్ట్



**యలమంచిలి, (రాజధాని వార్తలు):** మండలంలోని ఏటికొప్పాక గ్రామ శివారులో జరిగిన నాటు తుపాకీ ప్రమాదంపై ఇన్చార్జ్ డిఎస్పి మోహన్ రావు ఆధ్వర్యంలో పోలీసులు సమగ్ర విచారణ జరిపి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఈ నెల 8వ తేదీ ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఏటికొప్పాకకు చెందిన ఆడారి వెంకట కౌశిక్ (12) మరియు మరికొందరు పిల్లలు ఆడుకోవడానికి వరాహ నది ఒడ్డున ఉన్న కసింకోట సూరిబాబు ఇంటి వద్దకు వెళ్లారు. అక్కడ సూరిబాబు కుమారుడు తన ఇంట్లో ఉన్న నాటు తుపాకులను చూపిస్తూ అవి ఎలా పనిచేస్తాయో వివరిస్తున్న క్రమంలో, ఒక తుపాకీ ప్రమాదవశాత్తు ఫైర్ అయ్యి పక్కనే ఉన్న వెంకట కౌశిక్‌కు తగిలింది. ఈ ప్రమాదంలో బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భయపడిన సూరిబాబు బాలుడి శవాన్ని సమీపంలోని తుప్పల్లో పడవేసి తన కుమారుడితో కలిసి పరారయ్యాడు. లైసెన్స్ లేకుండా అక్రమంగా నాటు తుపాకులు కలిగి ఉండి, వాటిలో మందుగుండు నింపి అత్యంత నిర్లక్ష్యంగా పిల్లలకు అందుబాటులో ఉంచడం వల్లే ఈ ఘోర కలి జరిగిందని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై ఇన్చార్జ్ డిఎస్పి మోహన్ రావు నేతృత్వంలో కేసు నమోదు చేసిన పోలీసులు, సోమవారం మల్లవరం వద్ద ప్రధాన నిందితుడు కసింకోట సూరిబాబుతో పాటు అతనికి గన్ పౌడర్ సరఫరా చేసిన ముత్యాల అప్పల రమణను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రెండు నాటు తుపాకులు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సెక్షన్ 106(1), 238 బిఎన్ఎస్ తో పాటు ఆర్మ్స్ యాక్ట్ మరియు ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ కింద కఠినమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ఆయుధాలు కలిగివుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా డీఎస్పీ హెచ్చరించారు

# బొత్సకు వాసుపల్లి గణేష్ కుమార్ పరామర్శ

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బొత్స తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్ష అస్వస్థతకు కోలుకుంటున్న వైఎస్సార్సీపీ నేత, ఏపీ మండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణను విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం నుంచి పూర్తిగా కోరుకునే వరకు విశ్రాంతి తీసుకోవాలని కోరారు. ఇటీవల తరుచూ ఆయన అస్వస్తకు గురవడం పట్ల గణేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, దీంతో ఆయనను హైదరాబాద్‌కు కూడా జరిగిందని, సిటీ న్యూరో సెంటర్‌లో చికిత్స అందించారని, కాగా ఆ తర్వాత ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారని అన్నారు. కానీ మళ్లీ మండలిలో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ మరోసారి అస్వస్థతకు గురి కావడం ఆందోళన కలిగించిందని చెప్పారు. ద్రవ్య వినిమయ బిల్లుపై ప్రసంగిస్తుండగా బొత్స అస్వస్తతకు లోనయ్యారని, వెనక్కి తుళ్లి పడబోతుండగా మరో సభ్యుడు పట్టుకున్నారని, బొత్స ఆరోగ్య పరిస్థితిని గుర్తించిన మండలి ఛైర్మన్ సభను ఓసారి వాయుదా వేశారని కూడా తెలిపారు. సభ నుంచి తన ఛాంబర్‌కు వచ్చిన బొత్సకు అసెంబ్లీలోని వైద్యులు వైద్య పరీక్షలు చేశారని,



బొత్సకు బీపీ కాస్త ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన వైద్యులు బొత్సకు చికిత్స అందించే వైద్యులతో మాట్లాడి మందులు ఇచ్చి పంపారని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం పట్ల వైసిపి క్యాడర్ అంతా ఆందోళనతో ఉన్నట్లు చెప్పారు. పార్టీ సీనియర్ నాయకుడైన బొత్స పూర్తిగా కోలుకొని, తిరిగి చురుకుగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని గణేష్ కుమార్ ఆకాంక్షించారు.

# 15న వర్కింగ్ జర్నలిస్టుల ఉగాది సంబరాలు

## - పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం - ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు - విందు భోజనం.. మహిళలకు చీరలు పంపిణీ

**విశాఖ, అక్కయ్యపాలెం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్ర దేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసి యేషన్‌ల ఆధ్వర్యంలో ఈనెల 15న (ఆదివారం)వర్కింగ్ జర్నలి స్టుల ఉగాది సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావులు తెలిపారు. ఉగాది పర్వదినం నేపథ్యంలో మంగళవారం అక్కయపాలెం ప్రాంతంలోని ఒక ప్రయివేటు హోటల్ లో ప్రత్యేక కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈనెల 15న ఉదయం 9 గంటల నుంచి పూర్ణా మార్కెట్ సమీపంలో ఉన్న క్రాంతి ధియేటర్‌లో ఉగాది సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. అల్పాహారం నుంచి మధ్యాహ్నం విందు భోజనం వరకు ఆయా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కవి సమ్మేళనం, పంచాంగశ్రవణం, పంచాంగాల పంపిణీతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మహిళలకు ప్రత్యేకంగా చీరలు పంపిణీ చేస్తామన్నారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా పంచాంగ శ్రవణం నిర్వహించిన పండితులతో పాటు అతిధులను ఘనంగా



సత్కరించనున్నట్లు వీరు వివరించారు. కావున వర్కింగ్ జర్నలిస్టులంతా ఈ ఉగాది సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వీరు కోరారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రవికుమార్, పితాని ప్రసాద్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్, రామకృష్ణ జాయింట్ సెక్రెటరీ రాంబాబు, నగేష్ బ్రాడ్ కాస్ట్ అధ్యక్షుడు ఇరొతి ఈశ్వరరావు కార్యదర్శి మాధవ్, స్మాల్ పేపర్స్ అసోసియేషన్ జగన్మోహన్, కార్యదర్శి బొబ్బర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కె వి శర్మ, మధురవాడ ఆనంద్, రాజశేఖర్, కిషోర్, హరి తదితరులు పాల్గొన్నారు.

# అనుబంధ సంఘాల కమిటీలు వేగవంతం చేయండి!

## - 30, 37వ వార్డులు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** అధిష్టానం ఆదేశాల మేరకు అనుబంధ సంఘాల కమిటీలు, క్యాడర్ రిజిస్ట్రేషన్, డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశించారు. రెండు రోజుల్లో పూర్తి చేసేందుకు స్వయంగా వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ నియోజకవర్గాల్లో ఉన్న 14 వార్డులను సందర్శించి వేగవంతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 30, 37వ వార్డు కార్యాలయాలు సందర్శించి వార్డు ప్రెసిడెంట్లు నాయకులతో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతంలో భాగంగా, ప్రతి కష్టపడే కార్యకర్తకు సముచిత స్థానం కల్పిం చడంలో భాగంగా జరుగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను సక్ర మంగా పూర్తి చేయాలని వాసుపల్లి గణేష్కుమార్ కోరారు. కార్యక్ర మంలో జిల్లా జనరల్ సెక్రటరీ గణగళ్ల రామరాజు, జిల్లా బీసీ సెల్



జనరల్ సెక్రటరీ చోడిపిల్లి శివ, వార్డ్ ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాలరావు, మాధబత్తుల రమేష్, సౌత్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ చింతపల్లి లీలా కృష్ణ, సౌత్ వైయస్సార్ టిఎఫ్ ప్రెసిడెంట్ దైవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు ప్రజలు నమ్మొద్దు : జేసి నిషాంతి




**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఇరాన్–ఇజ్రాయిల్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సరఫరాపై కొన్ని అపోహలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయని వాటిలో ఎంత మాత్రం వాస్తవం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి మంగళవారం ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జెసి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్యాస్ కొరత ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉండదన్నారు. గ్యాస్ కంపెనీల ద్వారా సరఫరా సాధారణంగానే కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. ఇరాన్–ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో కోనసీమ జిల్లాకు గ్యాస్ సరఫరాలో ఏవిధమైన కొరత లేదని యధావిధిగా సరఫరా ఉంటుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశంతో వెంట వెంటనే ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని కేవలం 21 రోజులు గడువులో మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని వినియోగదారులకు ఆమె సూచించారు. ఆసుపత్రి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరా నిలుపుదల ఉండదని ఆమె స్పష్టం చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, అంగన్వాడి కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ నిలుపుదల చేసినట్లు ప్రసార మాధ్య మాలలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆమె వెల్లడించారు. మంగళవారం గ్యాస్ బుకింగ్ పోర్టల్ సాంకేతిక సమస్య కారణంగా బుకింగ్‌లు నిలిచిపోయాయని అనంతరం యధావిధిగా పని చేస్తోందన్నారు. అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడం లేదా కొనుగోలు చేయడం చేయరాదన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం పరిపాలన పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్నారు. ప్రజలు అపోహలను, సామాజిక మాధ్యమాలలో వస్తున్న ఫేక్ న్యూస్‌లను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలన్నారు.

# స్పెషల్ గ్రేడ్ జాబితాలోకి పెద్దాపురం మున్సిపాలిటీ... ప్రభుత్వ ఉత్తర్వులు జారీ




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలు జాబితాలోనికి రాష్ట్ర ప్రభుత్వం చేర్చింది. ఈ మేరకు మంగళవారం స్థానిక మున్సిపాలిటీకి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తెలుపుతూ ఇప్పటివరకు సెకండ్ గ్రేడ్‌లో ఉన్న పెద్దాపురం మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ అప్‌గ్రేడ్ చేయాలని గడచిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఈ మేరకు తాము పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన పిదప రాష్ట్ర ప్రభుత్వం దానిని పరిశీలించి మున్సిపాలిటీ ఉన్న పెద్దాపురం మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తిస్తూ ప్రభుత్వం మున్సిపాలిటీకి ఉత్తర్వులు పంపినట్టు కమిషనర్ తెలిపారు. పెద్దాపురం మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ జాబితాలోనికి రావడం పట్ల మున్సిపల్ కౌన్సిల్, అధికారులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దీనితో రానున్న కాలంలో మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించే నిధులు పెరగనున్నట్టు అధికారులు కౌన్సిల్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రూ. 15 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కృషితో రూ. 15 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం గ్రామ నాయకులు శ్రీకారం చుట్టారు. గ్రామ తెదేపా నాయకులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో సీసీ రహదారుల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ తెదేపా నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే చినరాజప్పకు, దానికి ప్రోత్సాహం అందించిన జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్‌కు నాయకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చల్లా బుజ్జి, కోట అప్పారావు, మార్ని సూర్యరావు, తలారి శ్రీను, పంచాయితీ సెక్రెటరీ, పాలిక నరేంద్ర, ముమ్మిడి శ్రీనివాస్, చల్లా దుర్గాప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఇలాంటి సక్సెస్ ఎంతమందికి దక్కుతుంది..!



సినిమా ఇండస్ట్రీలో గెలుపు ఓటములు చాలా కామన్. ఇండస్ట్రీలో ఎంతో మంది జాతకాలు ఒక్క శుక్రవారం మార్చిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కింది స్థాయి నుంచి వచ్చి స్టార్‌డం దక్కించుకుని టాప్ హీరోలుగా కొనసాగుతున్న వారు టాలీవుడ్‌లో చాలా మంది ఉన్నారు. అందులో రవితేజ ఒకరు అనే విషయం తెల్సిందే. మెగాస్టార్ చిరంజీవి తర్వాత ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఆ స్థాయికి చేరిన హీరో అంటే కచ్చితంగా రవితేజ పేరు ముందు వరుసలో ఉంటుంది. అందుకే చాలా మంది యంగ్ హీరోలు చిరంజీవితో పాటు రవితేజను ఆదర్శంగా తీసుకుని ఇండస్ట్రీకి వచ్చాం అంటూ ఉంటారు. ఇండస్ట్రీలో రవితేజ మొదట్లో చాలా ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన రవితేజ ఆ తర్వాత నటుడిగా మారి, విలన్ వేశాలు కూడా వేసి హీరోగా మారిన తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శం అనడంలో సందేహం లేదు. రవితేజ కెరీర్ ఆరంభంలో... రవితేజ కెరీర్ ఆరంభంలో వచ్చిన ప్రతి పాత్రను చేసేందుకు ఓకే చెప్పేవాడట. అంతే కాకుండా అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసే సమయంలో ప్రతి ఒక్క పని చేసేవారని ఆయన సన్నిహితులు చెబుతూ ఉంటారు. తాజాగా రవితేజకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ప్రముఖ రచయిత కోన వెంకట్ ఆసక్తికర వ్యాఖ్యలను చేయడం జరిగింది. ఇటీవల కోనవెంకట్ తన సొంత బ్యానర్‌లో బ్యాండ్ మేళం అనే సినిమాను నిర్మించాడు. ఆ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో కోన వెంకట్ మాట్లాడుతూ తన కెరీర్ లో రవితేజను చాలా దగ్గర నుంచి చూశాను అని, ఆయన పడ్డ కష్టం, ఆయన ఈ స్థాయికి చేరుకోవడానికి ఎదుర్కొన్న ఇబ్బందులను చూశాను అన్నాడు. అంతే కాకుండా ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి అన్నట్లుగా రవితేజ వ్యవహరిస్తాడు అన్నట్లుగా కోన వెంకట్ సదరు ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఇంకా కోన వెంకట్ మాట్లాడుతూ... ఒక సినిమా షూటింగ్ సమయంలో రవితేజ ప్రొడక్షన్ టీం ఏర్పాటు చేసిన భోజనం తింటూ ఉండగా, ఆ సినిమా నిర్మాత వచ్చి ఎవరు పడితే వారు ఇక్కడ తింటున్నారని అసహనం వ్యక్తం చేశాడట. ఆ నిర్మాత చాలా పేరున్న పెద్ద నిర్మాతగా కోన చెప్పుకొచ్చాడు. ఆ సమయంలో రవితేజ మనసు చాలా నొచ్చుకుందట. కట్ చేస్తే కొన్నాళ్లకు రవితేజ పెద్ద హీరో అయ్యాడు. వరుస సినిమాలతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూ నిర్మాతలకు లాభాలను పండించడం మొదలు పెట్టాడు. దాంతో ఆ సమయంలో రవితేజను అవమానిస్తూ మాట్లాడిన ఆ నిర్మాత స్వయంగా రవితేజ కార్‌వాన్ వద్దకు వచ్చి తన బ్యానర్‌లో ఒక సినిమా చేయమని అడిగేందుకు వచ్చాడట. రవితేజకు గతం గుర్తు ఉండి ఉంటుంది, కచ్చితంగా అతడితో సినిమా చేసేందుకు ఒప్పుకోడని తాను భావించాను అని, కానీ రవితేజ అలా చేయలేదని కోన వెంకట్ గతాన్ని గుర్తు చేసుకున్నాడు. గతంలో నిన్ను అవమానించిన ఆ నిర్మాతను ఇప్పుడు పిలిచి డేట్లు ఇవ్వకూడదని మేము అన్నాము. కానీ అప్పుడు రవితేజ మాత్రం నన్ను అవమానించిన నిర్మాత బ్యానర్‌లో సినిమా చేసి, హిట్ కొడితేనే అసలైన సక్సెస్ అన్నట్లుగా చెప్పుకొచ్చాడట. ఆ నిర్మాతకు డేట్లు ఇవ్వడం ద్వారా రవితేజ తన మంచితనం నిరూపించుకున్నాడు. అంతే కాకుండా అసలైన సక్సెస్‌ను రవితేజ అనుభవించాడని కోన వెంకట్ చెప్పుకొచ్చారు. కష్టపడే ప్రతి ఒక్కరికీ ఇలాంటి ఒక మంచి విజయం దక్కుతుంది, జీవితంలో ఏదో ఒక రోజు గొప్ప విజయాలు సొంతం అవుతాయని రవితేజ కెరీర్‌ను చూస్తే అర్థం అవుతుంది. రవితేజను అవమానించి, ఆ తర్వాత సినిమా చేసేందుకు ప్రయత్నించిన ఆ ప్రముఖ నిర్మాత ఎవరు అని అడిగితే మాత్రం కోన వెంకట్ సమాధానం చెప్పలేదు. మీరు ఏమైనా ఆ నిర్మాత ఎవరు అనేది ఊహించగలరా...?

# పెళ్లి, విడాకులు.. త్రిష ఏం చెప్పిందంటే?



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో సీనియర్ హీరోయిన్ త్రిష రిలేషన్ షిప్‌లో ఉన్నారనే వార్తలు కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో.. త్రిషకు సంబంధించిన ఓ పాత వీడియో ఇప్పుడు మళ్లీ వైరల్‌గా మారింది. ఆ వీడియోలో త్రిష పెళ్లి, విడాకులు వంటి విషయాలపై తన అభిప్రాయాన్ని వెల్లడించిన తీరు ప్రస్తుతం నెటిజన్ల మధ్య చర్చకు దారి తీస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియో 2016లో త్రిష ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలోనిదిగా తెలుస్తోంది. అందులో ఆమె పెళ్లి గురించి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “నాకు డివోర్స్‌పై నమ్మకం లేదు. ఒకవేళ నేను పెళ్లి చేసుకుంటే, ఆ బంధం డివోర్స్ వరకు వెళ్లకూడదని భావిస్తాను. ఎందుకంటే నా చుట్టూ ఉన్న చాలా మంది పెళ్లైన వారు సంతోషంగా లేరు” అని తెలిపారు. “చాలా మంది తమ పిల్లలు, కుటుంబ సభ్యుల కోసం ఇష్టం లేని సంబంధాల్లోనే కలిసి జీవిస్తున్నారు” అని త్రిష చెప్పినట్లు ఆ వీడియోలో కనిపిస్తోంది. ఆమె ఇంకా మాట్లాడుతూ, “నాకు అలాంటి పెళ్లి అవసరం లేదు. జీవితాంతం సంతోషంగా ఉండే సరైన భాగస్వామి దొరికితే నేను పెళ్లి చేసుకుంటా. అలాంటి వ్యక్తి దొరకకపోయినా నాకు బాధ ఉండదు. సరైన వ్యక్తి కోసం ఎంతకాలమైనా ఎదురు చూడగలను” అని తెలిపారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో పెద్దగా చర్చకు రాకపోయినా, ఇప్పుడు మళ్లీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం విజయ్ వ్యక్తిగత జీవితం, ఆయనకు సంబంధించిన విడాకుల వార్తలు వైరల్ అవుతున్న నేపథ్యంలో త్రిష పాత వీడియోలను మళ్లీ బయటకు తీస్తున్నారు నెటిజన్లు. ఇష్టం లేని వ్యక్తితో కలిసి జీవించడం కంటే సరైన వ్యక్తి కోసం ఎదురుచూడడం మంచిదనే ఆలోచన కరెక్ట్ అంటూ కొందరు నెటిజన్లు త్రిష వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. మరోవైపు మరికొందరు మాత్రం ఆమె వ్యాఖ్యలపై విమర్శలు చేస్తున్నారు. ఇక త్రిష వ్యక్తిగత జీవితాన్ని పరిశీలిస్తే.. 2015లో చెన్నైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వరుణ్ మణియన్‌తో ఆమె నిశ్చితార్థం జరిగింది. ఆ సమయంలో త్రిష పెళ్లి వార్తలు అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీశాయి. అయితే నిశ్చితార్థం జరిగిన కొన్ని నెలల్లోనే ఆ పెళ్లి రద్దయింది. అప్పుడు ఆ నిశ్చితార్థం ఎందుకు రద్దయిందనే విషయంపై అనేక ఊహాగానాలు వినిపించాయి. ముఖ్యంగా త్రిష సినిమాల్లో కొనసాగాలనే నిర్ణయంపై ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్టు ప్రచారం జరిగింది. అయితే దీనిపై త్రిష లేదా వరుణ్ మణియన్ అధికారికంగా పెద్దగా స్పందించలేదు. ప్రస్తుతం విజయ్‌తో త్రిష రిలేషన్ షిప్ రూమర్ల నేపథ్యంలో ఆ పాత నిశ్చితార్థం విషయాన్ని కూడా నెటిజన్లు మళ్లీ ప్రస్తావిస్తున్నారు. ఏదేమైనా.. కొందరు త్రిష వ్యక్తిగత నిర్ణయాలు గౌరవించాలని అంటుండగా, మరికొందరు మాత్రం చర్చలు కొనసాగిస్తున్నారు.

# సింపుల్ లుక్‌లో స్టన్నింగ్ ఫోజులతో ఈషా రెబ్బా



టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తెలుగమ్మాయి ఈషా రెబ్బా. ‘లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్’ సినిమాతో కెరీర్ మొదలుపెట్టిన ఈ భామ, అటు క్లాస్ సినిమాల్లోనూ, ఇటు గ్లామర్ పాత్రల్లోనూ మెప్పిస్తూ వస్తోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో తన ఫాలోవర్లకు మాత్రం ట్రీట్ ఇవ్వడం అస్సలు మర్చిపోదు. తాజాగా ఈషా షేర్ చేసిన గ్రీన్ లెహంగా ఫొటోలు ఇప్పుడు నెట్టింట మంటలు రేపుతున్నాయి. సింపుల్ లుక్‌లో కనిపిస్తూనే తన అద్భుతమైన ఫిజిక్ ఎలివేట్ అయ్యేలా ఈషా ఇచ్చిన పోజులు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. గ్రీన్ లెహంగాలో గ్లామర్ విందు – ఐకానిక్ పోజులు: సాధారణంగా ఈషా రెబ్బా ట్రెడిషనల్ వేర్ ధరించినా అందులో ఒక మోడ్రన్ టచ్ ఉండేలా జాగ్రత్త పడుతుంది. తాజా ఫొటోషూట్‌లో ఆమె ధరించిన గ్రీన్ లెహంగా ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. తన ఫిజిక్ పర్ఫెక్ట్‌గా ఎలివేట్ అయ్యేలా ఆమె ఇచ్చిన ఐకానిక్ పోజులు ఇప్పుడు యూత్ గుండెల్లో సెగలు రేపుతున్నాయి. ముఖ్యంగా ఆమె చిరునవ్వు, ఆ కళ్ళల్లోని మెరుపు ఫొటోలకు ప్రాణం పోశాయి. సోషల్ మీడియాలో ఈ ఫొటోలు చూసిన వారంతా “సింపుల్ లుక్‌లోనే స్టన్నింగ్‌గా ఈషా” అంటూ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. బాలీవుడ్ భామలకు పోటీగా తెలుగమ్మాయి జోరు: ఈషా రెబ్బా కేవలం తెలుగమ్మాయిగానే కాకుండా, గ్లామర్ విషయంలో బాలీవుడ్ హీరోయిన్లకు ఏమాత్రం తీసిపోనని నిరూపిస్తోంది. తన ఫిట్‌నెస్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకునే ఈ భామ, ఫొటోషూట్స్ కోసం వెరైటీ కాన్సెప్ట్‌లను ఎంచుకుంటుంది. ఇక ఈ తాజా షూట్‌లో ఆమె మేకప్ మరియు హెయిర్ స్టైల్ కూడా చాలా నేచురల్‌గా ఉండి, ఆమె సహజ సిద్ధమైన అందాన్ని ఎలివేట్ చేశాయి. ఇక ఇండస్ట్రీలో స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూనే, ఇలాంటి గ్లామరస్ ఫొటోలతో డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పై కూడా తన క్రేజ్‌ను అమాంతం పెంచేసుకుంటోంది. సోషల్ మీడియాలో ఈషా సెన్సేషన్: ఇన్ స్టాగ్రామ్ వంటి వేదికలపై ఈషాకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆమె ఏ ఫొటో పోస్ట్ చేసినా నిమిషాల్లోనే వేలల్లో లైకులు, కామెంట్లు వచ్చి పడుతుంటాయి. ముఖ్యంగా ఈ గ్రీన్ లెహంగా ఫొటోలు ఇప్పుడు వైరల్ కావడంతో, ఆమె ఫ్యాషన్ సెన్స్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. తక్కువ యాక్సెసరీస్, సింపుల్ డ్రెస్సింగ్‌తో కూడా ఇంత స్టైలిష్‌గా ఎలా ఉండాలో ఈషాను చూసి నేర్చుకోవాలని అమ్మాయిలు కామెంట్ చేస్తున్నారు.

# చైతూ ‘వృషకర్మ’ గ్లింప్స్.. ఇంకా టాప్‌లోనే..



యువ సామ్రాట్ నాగచైతన్య లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ వృషకర్మపై సినీ ప్రియుల్లో ఇంట్రెస్ట్ రోజు రోజుకూ పెరుగుతోంది. రీసెంట్‌గా మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్.. సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచింది. హారర్ థ్రిల్లర్‌కు సోషియో ఫాంటసీ అంశాలను యాడ్ చేస్తూ రూపొందుతున్న సినిమా విజువల్ వండర్‌గా కూడా ఆకట్టుకుంటుందని గ్లింప్స్ క్లారిటీ ఇచ్చింది. అయితే గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌లో ఫుల్‌గా ట్రెండ్ అవుతోంది. రిలీజ్ అయ్యి ఐదు రోజులు అవుతున్నా ఇప్పటికే టాప్ ట్రెండింగ్‌లోనే ఉండడం విశేషం. ఈసారి నాగ చైతన్య మరో బ్లాక్ బస్టర్ హిట్ సాధిస్తారని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. ఆయనకు కెరీర్‌లో వృషకర్మ ఒక స్పెషల్ మూవీగా నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. ఇక గ్లింప్స్‌కు వస్తున్న రెస్పాన్స్ ప్రత్యేకంగా చూపిస్తూ మేకర్స్ తాజాగా స్పెషల్ వీడియో విడుదల చేశారు. “వృషకర్మ గ్లింప్స్‌కు వచ్చిన స్పందన.. షాక్‌కు గురి చేస్తోంది.. ఆశ్చర్యం కలిగిస్తోంది.. ఆ రెస్పాన్సులు అన్నింటినీ చూడండి” అంటూ నటీనటులు, సినీ విమర్శకులు, ప్రముఖుల అభిప్రాయాలను వీడియో రూపంలో షేర్ చేశారు. ప్రస్తుతం ఆ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే సినిమాలో నాగ చైతన్య సరసన మీనాక్షి చౌదరీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి కనిపిస్తుందనే చెప్పాలి. అదే సమయంలో గ్లింప్స్‌లో మొదటి ఫ్రేమ్ నుంచే ఒక మిస్టీరియస్ క్లైమేట్ సృష్టించారు మేకర్స్. చీకటి సన్నివేశాలు, భయానక నేపథ్య సంగీతం, అర్థం కాని సంఘటనలు కలిసి వచ్చి ప్రేక్షకుల్లో ఉత్కంఠ పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర సినిమా చాలా సీరియస్‌గా, ఇంటెన్స్ గా కనిపిస్తోంది. నెవ్వర్ బిఫోర్ అనేలా సినిమాలో కనిపించనున్నారని క్లియర్‌గా తెలుస్తోంది. కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య ఘటనలు ప్రధానంగా ఉండే అవకాశం ఉందని వినికిడి. గ్రామంలో జరుగుతున్న ఘటనలు, వాటి వెనుక దాగి ఉన్న అజ్ఞాత శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో జర్నీ కీలక భాగంగా ఉండొచ్చని అర్థమవుతోంది. హారర్ అంశాలతో పాటు ఒక సోషల్ మెసేజ్ కథలో భాగమై ఉండొచ్చని సమాచారం. గ్లింప్స్‌లోని విజువల్స్, టెక్నికల్ వాల్యూస్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ద్వారా మూవీ మంచి సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరి వృషకర్మ చిత్రం ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడిపల్లి అమ్మవారు 145వ జాతర మహోత్సవంలో బద్దుకొండ వారి కుటుంబ సభ్యులు





**భోగాపురం, (రాజధాని వార్తలు):** నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం, పోలిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి 145వ వార్షికోత్సవ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు నెల్లిమర్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బడ్డు కొండ అప్పలనాయుడు, వారి సతీమణి పద్మావతి, వారి రెండవ కుమారుడు నెల్లిమర్ల నియోజకవర్గం వైస్సార్ సీపి యువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు, కోడలు చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ మంగళవారం ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ, స్థానిక ముఖ్య నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించి, పట్టు వస్త్రంలను సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

**- తపాలా శాఖ సిబ్బందితో సమీక్ష : డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కే.శ్రీనివాస్**





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న సందర్భంలో తపాలా సిబ్బంది ప్రతి ఒక్కరూ తమకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె శ్రీనివాసు అన్నారు. స్థానిక సబ్ ఆఫీసులో సిబ్బందితో కలిసి మంగళవారం నాడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి బ్రాంచ్ ఆఫీసు యొక్క ప్రగతి నివేదికను వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బొద్దల ఉపేంద్ర, సబ్ పోస్ట్ మాస్టర్ అప్పలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి "కొండపల్లి" చేతుల మీదుగా ఎస్.డి.ఆర్.ఎఫ్ చెక్కు అందజేత

**- దేవర గంగులు, భార్య లక్ష్మికి రూ. 4 లక్షలు ఎస్.డి.ఆర్.ఎఫ్ చెక్కు అందజేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - పార్టీ సభ్యత్వ భీమా ద్వారా కూడా ఆదుకుంటాం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్**




**గజపతినగరం, (రాజధాని వార్తలు):**గజపతినగరం మండలంలోని తుమ్మికాపల్లి గ్రామానికి చెందిన దేవర లక్ష్మికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర విపత్తుల సహాయ నిధి (ఎస్.డి.ఆర్.ఎఫ్) నుంచి మంజూరైన నాలుగు లక్షల రూపాయల చెక్కును మంగళవారం నాడు తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. బొండపల్లి మండలం దేవుపల్లి గ్రామంలో గత ఏడాది మే నెల 17వ తేదీన గొర్రెలు కాస్తున్న దేవర గంగులు పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. ఈ విషయాన్ని తుమ్మికాపల్లి గ్రామ మాజీ సర్పంచి జి.గోవింద మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎస్.డి.ఆర్.ఎఫ్కు విషయాన్ని సిఫార్సు చేస్తూ లేఖ రాశారు. మంజూరైన చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తన చేతుల మీదుగా మృతి చెందిన గంగులు భార్య అయినటువంటి దేవర లక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం కలిగిన గంగులుకు బీమా పథకం కింద కూడా సహకారం అందజేసి పార్టీ ఆదుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, బొండపల్లి మండల తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ వైకుంఠపు రాజేశ్వరరావు, తుమ్మికపల్లి మాజీ సర్పంచ్ జి.గోవింద తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కార్యాలయాలపై ఏసీబీ మెరుపు దాడులు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ పరిధిలోని పలు జోనల్ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు మంగళవారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గాజువాక, మధురవాడ, పెందుర్తి జోనల్ కార్యాలయాలలో సోదాలు చేపట్టారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. మధురవాడ, గాజువాక టౌన్ ప్లానింగ్ విభాగంలో రికార్డులను పరిశీలిస్తుండగా, భయంతో కొందరు ఉద్యోగులు కార్యాలయం నుంచి పరుగులు తీశారు. మధురవాడ జోన్ ఏసీపీ షహనాబ్ శాస్త్రిని ఏసీబీ అధికారులు సుదీర్ఘంగా విచారిస్తున్నారు. పెండింగ్ ఫైళ్లు, అక్రమ నిర్మాణాల అనుమతులపై ఆరా తీస్తున్నారు.

# రామనారాయణంలో ఘనంగా ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణంలో ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ద్వాదశ వార్షిక మహోత్సవములు సందర్భముగా ప్రాంగణములో వేంచేసియున్న మూలమూర్తులకు మరియు ఉత్సవ మూర్తులకు 108 నదీ జలాలతో అష్టకలశ స్నపన, విశేషపూజలు, వర్షవర్ధన హోమం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ గావించారు. పూర్ణాహుతి అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఈ ఉత్సవంలో ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, సీతారామయ్య, పద్మశ్రీ దంపతులు, చంద్రకళ, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 39 వార్డులో 98.40 లక్షలతో తారు రోడ్డు పునరుద్ధరణకు శంకుస్థాపన చేసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 39 వార్డులో పాత పోస్ట్ ఆఫీస్ జంక్షన్ నుంచి తారకరామ బస్ స్టాప్ వరకు తారు రోడ్డు పునరుద్ధరణకు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ సాదిక్‌తో కలసి శంకుస్థాపన చేశారు. సుమారు 98.40 లక్షల వ్యయంతో చేపట్టబోయే రోడ్డు పునరుద్ధరణకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. నియోజవర్గంలో పరిధిలో అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలకు కొనసాగుతున్నాయని, అదొక నిరంతర ప్రక్రియ మారిందని తెలిపారు. కూటమి అధికారంలో వచ్చిన నాటి నుంచి ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి ఫలాలు దక్కాయని అన్నారు. నగర ప్రజలందరూ కూడా పాత నగరం వైపు చూసే రోజులు వచ్చాయని, కూటమి పాలనలో అనేక మార్పులు చేపట్టామని తెలిపారు. ఎస్ఎల్‌తో పాటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థ, గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అత్తిలి శంకర రావు, మాజీ ఎస్ కే ఎమ్ ఎల్ చైర్మన్ కొల్లి సింహాచలం, తాతా రావు, హీరా, కోటమ్మ, బిగ్ బాస్, ఈ ఈ వెంకటేశ్వరరావు, ఏఈ షమీం, ఇతర కూటమి నేతలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. అనంతరం పాత పోస్ట్ ఆఫీస్ వద్ద స్థానిక కార్పొరేటర్ సాధిక్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు శిబిరాన్ని ఎమ్మెల్యే వంశి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పలువురికి ఎమ్మెల్యే సమక్షంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్‌ను అందజేసిన పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్




**దత్తిరాజేరు/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** తపాలా శాఖ కల్పిస్తున్న గ్రూప్ యాక్సిడెంటల్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసా ఉంటుందని విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసు అన్నారు. మంగళవారం నాడు దత్తిరాజేరు మండల పరిషత్ సమావేశ మందిరంలో 15 లక్షల రూపాయల బీమా చెక్కును మృతుడి సోదరుడు కోరాడ రామునాయుడికి సూపరిండెంట్ కే.శ్రీనివాస్ అందజేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మర్రివలస గ్రామానికి చెందిన కోరాడ లక్ష్మణ రావు పోస్ట్ ఆఫీసులో 755/- లతో, 15 లక్షల గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ చేసుకున్నారు. ఇటీవలే లక్ష్మణరావు ప్రమాద వశాత్తు మృతి చెందినాడు. యాక్సిడెంట్ పాలసీ ద్వారా కుటుంబ సభ్యుడు, మృతుడి సోదరుడు అయిన కోరాడ రామునాయుడుకి 15 లక్షల రూపాయలు చెక్కును పోస్టల్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసు, గ్రామ సర్పంచ్ పోతల రామలక్ష్మిల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ అధికారి బొద్దల ఉపేంద్ర, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు మేనేజర్ సతీష్, సబ్ పోస్ట్ మాస్టర్ ధనుంజయ్, పోతల శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# 17న టిడ్కో ఇళ్లను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు : కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్





**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 17వ తేదీన నాయుడుపేట పట్టణంలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం నాయుడుపేట మండలంలోని టిడ్కో ఇళ్లు ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తదితరులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడు పేటలో నిర్మించిన టిడ్కో ఇళ్లను ప్రారంభించేందుకు రానున్నారని తెలిపారు. అందులో భాగంగా హెలిప్యాడ్, సభా స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్ అధికారులు శానిటేషన్, మొక్కలు నాటడం, విద్యుత్, ఆర్ అండ్ బి, ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, నాయుడుపేట పట్టణ టీడీపీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయుడుపేట ఏఎంసి చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, తెలుగు దేశం పార్టీ నాయకులు అవదానం సుధీర్, పసల గంగా ప్రసాద్, పలుకూరు ముత్యాలయ్య, వినుకొండ ధనుంజయ, నిత్య కృష్ణారెడ్డి, మొండెం బాబు, చిట్టెటి రేవతి, పలువురు నాయకులు, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గరంగరంగా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం

**- నాణ్యతలేని భోజనంపై ప్రశ్నించిన కలెక్టర్ - కథనాలు వస్తున్నా స్పందించరా..- ఆపరేషన్లు తక్కువగా ఎందుకున్నాయని ఆరా**

**- ఆధునిక పరికరాల ఏర్పాటుకు కృషి - అంకితభావంతో పనిచేయండి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం హాస్పటల్ సమావేశ మందిరంలో మంగళవారం గరంగరంగా సాగింది. నెల్లూరు ప్రభుత్వ ప్రధాన హాస్పటల్లో రోగులకు అందజేసే భోజన నాణ్యత లోపంపై జిల్లా కలెక్టర్ నేరుగా అధికారులను ప్రశ్నించారు. భోజన నాణ్యతకు సంబంధించి ఫోటోలు తనకు వచ్చాయని, దీనికి సంబంధించి కథనాలు కూడా వస్తున్నాయన్నారు. అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా చేస్తుంటే అధికారులు స్పందించరా అంటూ ఆయన సమావేశంలో ప్రశ్నించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సర్వజన ప్రధాన వైద్యశాలలో శస్త్ర చికిత్సలను లక్ష్యానికి అనుగుణంగా నిర్వహించుటకు అవసరమైన పరికరాలు కొనుగోలుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ సర్వజన ప్రధాన వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ హిమాన్షు శుక్ల ఆదేశించారు. క్లినికల్ మరియు నాన్ క్లినికల్ సంబంధిత విషయాలపై కూలంకుశంగా చర్చించారు. ప్రధానంగా ఆసుపత్రిలో నిర్వహించవలసిన మేజర్ సర్జరీల విషయంలో శాఖల వారీగా జనరల్ సర్జరీ, ఆర్థో, చెవి ముక్కు గొంతు, ఆంకాలజీ, గైనకాలజీ ఆప్తమాలజీ తదితర శాఖలపై చర్చించి లక్ష్యసాధనలో వెనుక ఉండుటకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పరికరాలు కొనుగోలుకై ప్రతిపాదనలను డిప్యూటీ కలెక్టర్ మహేశ్వరరెడ్డి దృష్టికి తీసుకొని వచ్చి వారం రోజుల లోపల జాబితాను సిద్ధం చేసి సమర్పించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా ఫిజియోథెరపీ మరియు సైక్రియాటిక్ సంబంధించి పరికరాల కొనుగోలుకు హై ప్రయారిటీ ప్రకారం సూచించాలని సంబంధిత సిబ్బందిని ఆయన కోరారు. ఏపీ ఎం ఎస్ ఐ డి సి వారి ద్వారా ఐసీయులో ఉన్న బెడ్ల పరిస్థితులను తనిఖీ చేసి అవసరమైతే మరమ్మతులు చేయాలని లేనిచో కొత్తవి ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్వహించే సర్జరీల సంఖ్య పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. నాన్ క్లినికల్ విషయాలపై చర్చిస్తూ ప్రధానంగా రక్షణకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ప్రధాన గేటు వద్దనే అధిక సంఖ్యలో పేషెంట్‌తో పాటు వచ్చే అటెండెంట్‌లను తగ్గించాలని దానికి అనుగుణంగా పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ సౌజన్యకు సూచించారు. మెయిన్ గేటు వద్ద నుండే జనాలను కంట్రోల్ చేయవలసిన అవసరం ఉందన్నారు. అలాగే లోపల కూడా నియంత్రించవలసిన అవసరం ఉందని తగువిధంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలలో రాత్రిపూట 9 గంటల తదుపరి చీకటి ఎక్కువగా ఆవరించి ఉంటుందని దానిని నివారించేందుకు రానున్న 15 రోజుల లోపల మంచి లైటింగును ఏర్పాటు చేసి రక్షణ కల్పించవలసిన అవసరం ఉందన్నారు. తదనగుణంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రి లోపల అదనపు లైటింగ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పవర్ బ్యాక్-అప్‌ను ఉంచాలని అన్నారు. ఆస్పత్రి లోపల టార్చిలతో కానీ మొబైల్ లైటింగ్‌లను వాడడం జరగకూడదని ఆయన అన్నారు. అవసరమైన సిబ్బందిని ప్రత్యక్ష నియామకం ద్వారా కాకుండా సర్దుబాటు ద్వారా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో చెత్త నియంత్రణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తొలగించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత మున్సిపల్ శాఖ సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా కుక్కలు మరియు కోతులు విచ్చలవిడిగా తిరగకుండా నియంత్రించవలసిన అవసరం ఉందన్నారు. తొలుత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి ఆస్పత్రులు అందిస్తున్న సేవలు మరియు సాధించిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పరిమళ, డాక్టర్ సుజాత, డిప్యూటీ కలెక్టర్ మహేశ్వర్ రెడ్డి వివిధ శాఖల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదర్శ మహిళా పురస్కారాల ప్రదానోత్సవం













**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు మరియు అఖిల భారత అవయవ, శరీర దాతల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం టౌను హాలు ఏ.సి నందు సావిత్రిబాయి పూలే వర్ధంతి, మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు ఆదర్శ మహిళా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జి.ఎస్.టి. అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ సి.హెచ్.ఉషా కిరణ్ మాట్లాడుతూ ఈనాడు మహిళలు అన్ని రంగాల్లో మగాళ్లకు ధీటుగా రాణిస్తున్నారు. మహిళల్ని మహిళా దినోత్సవం రోజుతో పాటు ప్రతి రోజూ గౌరవించాలని కోరారు.

సంస్థ ఫౌండర్ ఉ చైర్మన్ డాక్టర్ సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ చరిత్రలో తొలిసారిగా నినదించిన భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా మహిళా దినోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ఆమెను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పురస్కార గ్రహీతలు డాక్టర్ లలితా షిర్డీష, రేబాల గీతారెడ్డి, వి.కనక మహాలక్ష్మి, మీసాల వజ్రమ్మ, నాగారెడ్డి విజయనిర్మల, బి.గిరిజనాగలక్షి, బి. రాజేశ్వరి, బి.కల్పన, సి.హెచ్.శరణ్యరెడ్డి, అవదానం భారతిలను శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, మాల, కిరీటదారణతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్ బాషా, ఎస్.వి.రమేష్ బాబు, నిర్వాహకులు మురళీ మోహన్ రాజు, శివాజీ, రాచపాలెం రఘు, సుజాత, శివ పార్వతి, వల్లూరి సదాశివరావు, ఎమ్.రాజేంద్ర ప్రసాద్, చీదరాల చెన్నయ్య, రవి గోగులపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో మంది బాధితులకు అండగా నిలిచిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్

**- గల్ఫ్ బాధితులకు భరోసానిస్తున్న కే సి ఎం సెంటర్**





**అమలాపురం, (రాజధాని వార్తలు):** జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లి అక్కడ సరైన ఉద్యోగం, జీతం, ఆహారం, భద్రత దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఎంతోమందికి కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అండగా నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. కోనసీమ ప్రాంత వాసులు స్థానికంగా సరైన ఉపాధి దొరకక విదేశాలకు వెళ్లి ఉపాధి పొంది కుటుంబాలను పోషించుకునేందుకు ఉద్యోగ అవకాశాల కల్పనపై సమాచారం అందించి నమ్మదగిన విదేశీ యజమానులు, రిక్రూటింగ్ ఏజెన్సీల ద్వారా ఉద్యోగాలు కల్పనతో పాటుగా పాస్పోర్ట్, వీసా, మెడికల్ పరీక్షలు, ఇమిగ్రేషన్ క్లియరెన్స్ వంటి అంశాలపై మార్గనిర్దేశం చేసి వలస కార్మికుల హక్కుల పరిరక్షణ కల్పిస్తూ నకిలీ ఏజెంట్ల నుండి రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కేసీఎం మార్గ నిర్దేశం చేస్తుందని కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్‌లో కోనసీమ వలసదారుల కేంద్రం (కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రే షన్) స్థాపించి ఏడాది గడిచిన సందర్భంగా విదేశాలలో నకిలీ ఏజెంట్లు చేతిలో మోసపోయి ఇబ్బందులు ఎదుర్కొన్న వలసదారులతో మంగళవారం విజయోత్సవ సభను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విదేశాలలో నకిలీ ఏజెంట్ల చేతిలో ఏవిధంగా మోసపోయారో అక్కడ ఎదుర్కొన్న ఇబ్బందులపై తిరిగి వచ్చిన బాధితులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజలు జీవనోపాధి కోసం విదేశాలకు పెద్ద సంఖ్యలో వలస వెళ్లిన తర్వాత అక్కడ పద్ధతులు, చట్టాల పట్ల అవగాహన లోపం వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ వలసదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ భవిష్యత్తులో వలస కార్మికులు ఎటువంటి ఇబ్బందులకు లోను కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంకల్పంతో 2025 మార్చి 11న వలస దారుల క్షేమానికై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ కేంద్రం స్థాపించబడిందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేకమైన టోల్ ఫ్రీ నెంబర్ (18004250498) తో జిల్లా రెవెన్యూ అధికారి నోడల్ అధికారిగా 5గురు సిబ్బందితో కలెక్టరేట్‌లో పనిచేస్తుందన్నారు. విదేశాలకు వెళ్లే వలస కార్మికులకు ఆయా దేశాలలో ఉన్న పనులు, పరిస్థితులు, చట్టాలు, వీసా విధానాలపై అవగాహన కల్పిస్తూ భాష, కరెన్సీ, ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ, భద్రతా ప్రమాణాలపై సమాచారం అందించడం చట్టబద్ధమైన సురక్షిత ఉపాధి అవకాశాలను మాత్రమే ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. రెండవది అక్రమ ఏజెంట్ల కార్యకలాపాలను అరికడుతూ విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికులను రక్షించి స్వదేశానికి తీసుకు రావడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు సంపూర్ణ సహాయం అందించడంతో పాటు రక్షణ సేవలను అందిస్తూ ఈ కేంద్రం ఆపద్బాంధవుడిగా నిలిచి భరోసాను కల్పిస్తుందన్నారు. కోనసీమ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో విదేశాలకు ఉపాధి నిమిత్తం వెళడం ఇబ్బందులు ఎదుర్కొనడం వంటి అంశాలను గుర్తించిన జిల్లా కలెక్టర్ వలస కార్మికులను మార్గనిర్దేశం చేసి సురక్షిత జీవనోపాధి కల్పించేలా అవగాహన పెంచుతూ నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారిని స్వదేశానికి క్షేమంగా రప్పించాలనే సంకల్పంతో ఈ కేంద్రం ఆవిర్భవించిందన్నారు. ఏజెంట్ల మోసాలు, నకిలీ వీసాలు, అక్రమ నియామ కాలు, కఠినమైన పరిస్థితులు, జీతాలు చెల్లించక పోవడం, పాస్పోర్ట్ స్వాధీనం చేసుకోవడం. సరైన పని కల్పించకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన ఆహారం అందకపోవడం, ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడం అంతేకాకుండా అనివార్య కారణాలతో విదేశాల్లో మరణాలు సంభవిస్తున్నాయని అటువంటి సందర్భంలో ఆ మృతదేహాలను స్వదేశానికి రప్పించడంలో ఈ కేంద్రం కీలకంగా భూమిక పోషిస్తుందన్నారు. సిబ్బందికి విదేశీ వ్యవహారాలపై అవగాహన, కార్యాలయ నిర్వహణ విధానం, విదేశీ సంస్థలతో సమన్వయం ఎలా చేసుకోవాలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. విదేశాల్లో మరణించిన 7 గురు వలస కార్మికులను స్వదేశానికి తీసుకుని వచ్చి వారి బంధువులకు అప్పగించడంలో ఈ కేంద్రం కీలక భూమిక పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వరరావు, కే.సి.ఎం సమన్వయ అధికారి జి రమేష్, సిబ్బంది కె సత్తిబాబు, ఎంఎం సఫియా తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండ - వేట్లపాలెం ప్రమాదంలో ఏడు కుటుంబాలకు పరిహారం చెక్కులు అందజేత

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** వేట్లపాలెం బాణాసంచా పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు కోటను ప్రభుత్వం అండగా నిలుస్తుందని పెద్దాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్‌లు అన్నారు. సామర్లకోట మండలంలో గత నెలలో జరిగిన బాణాసంచా కేంద్ర భారీ విస్ఫోటనంలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఏడు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 20 లక్షల రూపాయల పరిహార చెక్కులను మంగళవారం వీరు అందజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రారంభం నుండి కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.

ప్రమాద ఘటనలో అక్కడకు అక్కడే మృతి చెందిన 20 మంది బాధితులకు మరుసటి రోజే మంత్రుల చేతుల మీదుగా రూ. 20 లక్షల పరిహార చెక్కులను అందించా మన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స మృతి చెందిన కార్మికు లైన సామర్లకోట కొమరవీధి పరిసర ప్రాంతాలకు చెందిన దర్శి పార్టీ లోవరాజు (40), దర్శిపాటి రాజు(30), వేమగిరి లోవరాజు (38), పాలపాటి వీర శ్రీను(45), కాతేటి శ్రీను (33), పెద్దాపురం కొండయ్య పేటకు చెందిన మోర్త శ్రీను (30), వేట్లపాలెం గ్రామానికి చెందిన సప్పా సత్యవేణి (34) కుటుంబాలకు పరిహారం చెక్కులను అందజేసినట్లు చెప్పారు.

ఇకపైన కుటుంబాలకు ఏ అవసరం ఉన్న కూటమి ప్రభుత్వం తక్షణ స్పందించి వారిని ఆదుకుంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సామర్లకోట మండల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అందు గుల మణి కుమారి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, జిల్లా నాయకులు పిట్టా జానకి రామారావు, జనసేన పట్టణ అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాసరావు (సరోజ వాసు), తెదేపా నాయకులు నిమ్మకాయల కిరణ్, బలుసు శ్రీనివాస్, తాతపూడి కృష్ణబాబు, గొల్లపల్లి కామరాజు, దాట్ల శ్రీనివాసరావు, గొల్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# 50 ఏళ్లు దాటితే పని చేయొద్దా? - కాంట్రాక్ట్ కార్మికుల ఆవేదన



**తిరుపతి, (రాజధాని వార్తలు):** రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ సేవలను నిర్వహిస్తున్న పద్మావతి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీ అన్యాయంగా తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నేడు రుయా ఆసుపత్రి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు జయచంద్ర, రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి మాధవ్, నగర అధ్యక్షులు బుజ్జి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మావతి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీ 2025 అక్టోబరులో రుయా ఆసుపత్రిలో టెండర్ దక్కించుకున్న వెంటనే సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను లక్ష్యంగా చేసుకుని అన్యాయ చర్యలకు పాల్పడిందన్నారు. దాదాపు 25 నుండి 35 సంవత్సరా లుగా పనిచేస్తున్న కార్మికులను 50 సంవత్సరాలు పైబడిందన్న సాకుతో రుయా ఆసుపత్రిలో 48 మందిని, మెటర్నటీ హాస్పిటల్‌లో 12 మందిని టెండర్ వచ్చిన కొద్ది రోజుల్లోనే విధుల నుండి తొలగించడం తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచిన సమయంలో కాంట్రాక్ట్ కార్మికులు మాత్రం 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదని నిబంధన పెట్టడం కార్మికులపై జరుగుతున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. రాయలసీమ జిల్లాల్లో తాను కాంట్రాక్ట్ తీసుకున్న ఆసుపత్రులలో కూడా ఇదే విధంగా 50 సంవత్సరాలు పైబడిన కార్మికులను తొలగిస్తూ కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. రాయలసీమ జిల్లాలలోనే తలమానికంగా ఉన్న1600 పడకల సామర్థ్యం గల రుయా ఆసుపత్రిలో ఇప్పటికే తగినంత సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులపై తీవ్రమైన పని భారం పడుతోందని తెలిపారు. తొలగించబడిన కార్మికులు హైకోర్టును ఆశ్రయించగా వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, అయినప్పటికీ ఆ తీర్పును కూడా లెక్క చేయకుండా కంపెనీ యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పును గౌరవించి తొలగించబడిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులపై జరుగు తున్న వేధింపులను నిలిపి వేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. సమస్య పరిష్కారం కాకపోతే కార్మిక ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సీఐటీయూ నేతలు కార్మికులు కలిసి వినతిపత్రం సమర్పించి జరుగుతున్న పరిణామాలపై చర్చించడం జరిగింది. నా స్థాయిలో ఉన్న సమస్యలను నేను నేరుగా పరిష్కరిస్తామని ఈ సమస్యలపై కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నేతలు వి ప్రభాకర్ జి వాసు సిద్దు కేశవులు రాము సుబ్రహ్మణ్యం శేషయ్య మురళి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకంపై జగన్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## - స్త్రీ శక్తి పథకంపై జగన్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి




**అమరావతి, (రాజధాని వార్తలు):** స్త్రీ శక్తి పథకం అమలుపై పులివెందుల ఎమ్మెల్యే జగన్ చేసిన వ్యాఖ్యలను రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన పొందిన సంక్షేమ పథకమని మంత్రి తెలిపారు. ప్రభుత్వం భాధ్యతతో ఈ పద్ధకాన్ని అమలు చేస్తుంటే జగన్ కడుపు మండుతుందని, పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ.2000 మేర లబ్ధి చేకూరుతోందని, ఇప్పటివరకు సుమారు 50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసినట్లు చేశారని, ఎక్కువగా ప్రయాణం చేసే ఐదు రకాల బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని ఈ సేవలే విరివిగా అందుబాటులో ఉంటున్నాయని మంత్రి తెలిపారు.

**వైసీపీ హయాంలో ఒక్క బస్సు కొనలేదు**

వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క కొత్త బస్సు కూడా కొనుగోలు చేయలేదని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం సుమారు 1450 కొత్త బస్సులను కొనుగోలు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

**వైసీపీ హయాంలో టికెట్ చార్జీల పెంపు, బస్సుల సర్వీసుల నిలిపివేత**

వైసీపీ పాలనలో బస్సు టికెట్ చార్జీలు మూడు సార్లు పెంచారని, వందల సంఖ్యలో బస్సు సర్వీసులను నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. ఆ సమయంలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టడంలో కూడా నిర్లక్ష్యం చేశారని తెలిపారు.

**ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి చర్యలు**

గత ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ ఎదుర్కొన్న అనేక సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మహిళల సాధికారత, ప్రజా రవాణా బలోపేతం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# నడకుదురులో ముగిసిన నివాస శిక్షణా శిబిరం

**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం నడకుదురులో ఆర్యన్ జూనియర్ కాలేజీలో పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన నివాస శిక్షణా శిబిరం మంగళవారం ముగిసింది. కరప మండలంలో వివిధ ఉన్నత పాఠశాలల నుంచి సి, డి గ్రేడ్‌కు చెందిన 21 మంది విద్యార్థులతో ఫిబ్రవరి తొమ్మిదో తేదీ నుంచి మార్చి పదో తేదీ వరకు ముప్పై రోజుల పాటు ఈ శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్, ఉప జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.వి.సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ ముప్పై రోజుల శిక్షణ ద్వారా విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షల్లో తప్పకుండా ఉత్తీర్ణత సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శిబిరాన్ని నిబద్ధతతో, పట్టుదలతో నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారులు కె.బుల్లి కృష్ణవేణి, పి.సత్యనారాయణలను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, మెండు గోవిందు, ఆమంద్ర బాబు, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సూర్యనారాయణరావుకు ఘనంగా జన్మదిన వేడుకలు

**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ సంఘ కన్వీనర్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఎమ్మెల్సీ సూర్యనారాయణ రావుకు పలువురు నేతలు, మీడియా ప్రతినిధులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

అమలాపురం మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం (జోన్ 2) వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా అనురాధ, అమలా పురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ డాక్టర్ పింపే శ్రీకాంత్, అల్లవరం ఎంపీపీ ఇళ్ల శేషారావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, జిన్నూరి బాబి, పాత్రికేయ చోల్లంగి అప్పాజీ, కడలి రాజు, పెయ్యల వెంకటేశ్వరరావు, పరమట భీమా మహేష్, కడలి సూరిబాబు, మోత వెంకటేశ్వరరావు, అద్దంకి భాస్కర్, ములపర్తి రవి, చోల్లంగి ప్రసాద్, కుడిపూడి త్రినాథ్, మోటూరి సత్యం కాపు, అంబికా శ్రీను, పంపన పద్మలత, కుడి పూడి త్రినాథ్, అడపా బాబులు, ముంగర ప్రసాద్, దండుమెను రూపేష్, కొల్లాటి దుర్గాబాయి, కట్టోజు రాము, శెట్టిబలిజ సంఘ నాయకులు దంగేటి సింహాచలం శుభాకాంక్షలు తెలిపారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan